CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 70 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప ఆదివారం 16 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 70 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SUN 16 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## విశాఖ సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం...

### 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

- విశాఖలో విజయవంతంగా ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సు
- మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు
- అంచనాలకు మించి 30 శాతం అధికంగా తరలివచ్చిన పెట్టుబడులు
- ఈ ఒప్పందాల ద్వారా 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం
- ఇంధన, పరిశ్రమల, మౌలిక వసతుల రంగాలకు అత్యధిక వాటా
- సగానికి పైగా ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే ఖరారు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ**

వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు.

వివరాలు 2లో..

## సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా జగన్ ట్వీట్



- దివంగత నటుడు సూపర్ స్టార్ కృష్ణకు నివాళులర్పించిన వైఎస్ జగన్
- కృష్ణ వర్ధంతి సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్
- తెలుగు సినిమాకు నూతన మార్గాలు చూపిన గొప్ప నటుడని కితాబు
- ఎన్నో ప్రయోగాలు చేసిన సాహసిగా అభివర్ణన
- ఇండస్ట్రీలో ఎందరికో అండగా నిలిచిన మానవతావాది అని ప్రశంస

వివరాలు 2లో..

## ఏపీలో పెట్టుబడుల సునామీ...

### సెమీకండక్టర్ల నుంచి షిప్ యార్డ్ వరకు కీలక ఒప్పందాలు

- ఏపీలో సెమీకండక్టర్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటుకు సిలికాన్ జెన్ కు ఆహ్వానం
- క్వాంటం టెక్నాలజీలో దేశానికి ఏపీ మార్గదర్శనం చేస్తుందన్న మంత్రి లోకేశ్
- రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు గోవా షిప్ యార్డ్స్ సుముఖత
- అమరావతిలో 12 ఎకరాల్లో ఏఐఎఫ్ఎఫ్ ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం
- పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు జెలెస్ట్రా పవర్ కు విజ్ఞప్తి
- శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఏఏఐ, ఏపీఏడీసీ మధ్య కీలక ఒప్పందం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పథంలో నడిపించేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది.

వివరాలు 2లో..

## సీఐడీ విచారణకు హాజరైన రానా, యాంకర్ విష్ణుప్రియ

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో వేగవంతమైన విచారణ
- రానా, విష్ణుప్రియ స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసిన అధికారులు
- ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌ను విచారించిన సీఐడీ



పెన్ పవర్ డెస్క్:ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో సీఐడీ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, యాంకర్ విష్ణుప్రియ ఈరోజు సీఐడీ సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో అధికారులు వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు.యాంకర్ విష్ణుప్రియ మూడు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్

వివరాలు 2లో..

## అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు
- జగన్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశామని వెల్లడి
- ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని పేదలకు దూరం చేస్తోందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు,

వివరాలు 2లో..

## కులతత్వ విషం, ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

- దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- మాజీ ప్రధానులతో పని చేసిన కాంగ్రెస్ సీనియర్లు రాహుల్ గాంధీ తీరుతో అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్య
- కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని మరోసారి రుజువైందన్న మోదీ



పెన్ పవర్ డెస్క్:కులతత్వ విషాన్ని చిమ్మేవారిని, ముస్లిం లీగ్-మావోయిస్టు భావజాలం కలిగిన వారిని బీహార్ ప్రజలు తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సూరత్‌లో స్థిరపడిన బీహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు

వివరాలు 2లో..

## ముఠాల మూలాలు తేల్చండి..

### విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

- విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
- ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం
- నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ
- కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం



వివరాలు 2లో..

## విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించడంలేదంటబ్బా!

- పవన్ కల్యాణ్‌పై అంబటి రాంబాబు సెటైర్
- విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌కు పవన్ ఎందుకు రాలేదని ప్రశ్న
- చంద్రబాబు, లోకేశ్‌లను కూడా తన పోస్టుకు ట్యాగ్ చేసిన అంబటి
- సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన అంబటి వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ

వివరాలు 2లో..

## ‘ఐ-బొమ్మ’ ద్వారా వందల కోట్లు ఆర్జించిన ఇమ్మడి రవి!

- ఐ-బొమ్మ వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- కరీబియన్ దీవుల నుంచి పైరసీ నెట్‌వర్క్ నిర్వహణ
- ఐ-బొమ్మ వల్ల ఇండస్ట్రీకి రూ.22 వేల కోట్ల నష్టం అంచనా
- నిందితుడి ఫ్లాట్‌లో హార్డ్ డిస్క్‌లు, హెచ్‌డీ ప్రింట్లు స్వాధీనం
- రెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్న పోలీసులు



వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:తెలుగు సినీ పరిశ్రమను దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతాన్ని అంతమొందించే దిశగా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గట్టి దెబ్బకొట్టారు. కొత్త సినిమాలు విడుదలైన గంటల వ్యవధిలోనే హెచ్‌డీ ప్రింట్లను ఉచితంగా అందిస్తూ నిర్మాతలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ‘ఐ-బొమ్మ’ వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడు, సూత్రధారి ఇమ్మడి రవిని అరెస్టు చేశారు. ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ చేరుకున్న అతడిని, కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా అపార్ట్‌మెంట్‌లో నవంబర్ 14న చాకచక్యంగా అదుపులోకి




## ఏపీ పాలసీలు అద్భుతం...

### సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్




- శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమి కేటాయింపు
- సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడులు
- రాయలసీమలో రూ.1201 కోట్లతో రేమాండ్స్ గ్రూప్ మూడు ప్రాజెక్టులు
- 18 నెలల కాలంలో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న సీఎం
- శ్రీసిటీలో రూ.2320 కోట్ల విలువైన కొత్త ఒప్పందాలు
- ఏపీలో పరిశ్రమలకు అనుమతులు వేగంగా వస్తున్నాయన్న రేమాండ్స్ గ్రూప్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు

## కనిపించడంలేదంటబ్బా!

- మొదటి పేజి తరువాయి
ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన %జ××% సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు.

### కులతత్వ విషం, ముస్లింలీగ్-మావోయిస్టు

## కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

- మొదటి పేజి తరువాయి
తిరస్కరించారని ఆయన అన్నారు.మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పనిచేసిన కాంగ్రెస్ జాతీయ నాయకులు కూడా రాహుల్ గాంధీ వ్యవహారశైలితో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితి ఆ పార్టీలో లేదని ఆయన విమర్శించారు.

ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకుందని ఆయన అన్నారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని బీహార్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని ఆయన అన్నారు. దళితులు అధికంగా ఉండే 38 స్థానాల్లో ఎన్డీయే 34 స్థానాలను గెలుచుకుందని ఆయన తెలిపారు.

## ఏపీలో పెట్టుబడుల సునామీ...

- మొదటి పేజి తరువాయి
ముఖ్యంగా టెక్నాలజీ, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం వేదికగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. మరోవైపు, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదరడం విశేషం.

**టెక్నాలజీలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టే దిశగా...**

క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుండి నడిపించే సత్తా ఆంధ్రప్రదేశ్‌కు ఉందని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో 'ఆత్మనిర్భర్ క్వాంటం' అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఏదైనా అమలు చేయాలంటే ముందు ఒక కల ఉండాలి. మేం కేవలం కలలు కనడమే కాదు, వాటిని సాకారం కూడా చేస్తాం. అందుకే దేశంలోనే తొలిసారిగా క్వాంటం మిషన్, యాక్షన్ ప్లాన్, రోడ్ మ్యాప్ రూపొందించాం" అని అన్నారు.

అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'క్వాంటం వ్యాలీ'కి నాలుగు మూలస్తంభాలు ఉన్నాయని, అవి.. క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ప్రతిభావంతులైన ఎకోసిస్టమ్ నిర్మాణం, హార్డ్‌వేర్ తయారీ అని వివరించారు. ఈ కార్యక్రమంలోనే ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ (2025-30)ని విడుదల చేశారు. అనంతరం క్వాంటం టెక్నాలజీ రంగంలో 23 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి.ఇదే క్రమంలో, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, సెమీకండక్టర్ల తయారీలో ప్రసిద్ధిగాంచిన సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో సెమీకండక్టర్ల ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్) యూనిట్, చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ ఐటీ, సెమీకండక్టర్స్ పాలసీ 2.0 దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. దీనిపై చిదంబరం సానుకూలంగా స్పందిస్తూ, AI GPU\T, %CPUలు, హై-బ్యాండ్‌విడ్త్ మెమరీ వంటి అధునాతన భాగాల తయారీపై తమకు ఆసక్తి ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్ వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ**

రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడంలో భాగంగా గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్ వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఏపీలో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ రిపేర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు సంస్థను అభినందించారు. దీని ద్వారా సుమారు 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆదికేశ్ తెలిపారు. భారత నావికాదళం, తీర రక్షక దళానికి తమ సంస్థ సేవలు అందిస్తోందని, 1057 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉన్న ఏపీలో పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయమని మంత్రి పేర్కొన్నారు.అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు జెలెస్ట్రా పవర్ సీఈఓ పరాగ్ శర్మతో లోకేశ్ భేటీ అయ్యారు. సోలార్ ప్యానెళ్లు, విండ్ టర్బైన్ భాగాలు, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్ కోసం ఏపీలో ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోర్టుకు సమీపంలో యూనిట్ ఏర్పాటు చేస్తే ఎగుమతులకు సులభంగా ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో ఉన్న విశాలమైన తీరప్రాంతం, రోడ్డు, రైల్వే కనెక్టివిటీ, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

**అమరావతిలో ఫుట్‌బాల్ స్టేడియం**

పారిశ్రామిక రంగంతో పాటు క్రీడారంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చైర్మన్ కల్యాణ్ చౌబేతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. అమరావతిలో 12 ఎకరాల విస్తీర్ణంలో AIFF ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చౌబే ప్రకటించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచి ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించేందుకు పీఈటీలకు శిక్షణ ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖతో కలిసి పనిచేస్తామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో 3 శాతం రిజర్వేషన్ కల్పించామని మంత్రి గుర్తుచేశారు.

**శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతమిచ్చేలా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI), ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%APADC%) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్రలో కనెక్టివిటీ పెరిగి పర్యాటక, ఆర్థిక రంగాలు అభివృద్ధి చెందుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోందని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు.

# విశాఖ సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం...

- మొదటి పేజి తరువాయి
దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.

**ముఖ్యమంత్రి సమక్షంలో అధిక శాతం ఒప్పందాలు**

మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.

**ప్రధాన రంగాలకు పెద్దపీట**

ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. రంగాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు %-% 2,66,722 మందికి ఉద్యోగాలు

పరిశ్రమలు %-% రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు %-% 5,19,083 మందికి ఉద్యోగాలు

మౌలిక వసతులు %-% రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు %-% 3,06,649 మందికి ఉద్యోగాలు

ఐటీఈ అండ్ సీ %-% రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు

ఏపీ సీఆర్డీఏ %-% రూ. 48,711 కోట్ల పెట్టుబడులు %-% 41,625 మందికి ఉద్యోగాలు

టూరిజం %-% రూ. 21,036 కోట్ల పెట్టుబడులు %-% 1,05,804 మందికి ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్ %-% రూ. 13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు

పట్టణాభివృద్ధి %-% రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు

టెక్స్ టైల్స్ %-% రూ. 4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు

వైద్యారోగం %-% 4,208 కోట్ల పెట్టుబడులు %-% 24000 మందికి ఉద్యోగాలు

విద్యా రంగం %-% రూ. 4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు

ఇతర శాఖలు %-% రూ. 50,000 కోట్ల పెట్టుబడులు

మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ముఠాల మూలాలు తేల్చండి..

విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## ఏపీ పాలసీలు అద్భుతం...

### సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్లు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు.

సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే

అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు.గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు. "త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం**

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

**ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస**

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

**రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు**

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా జగన్ ట్వీట్

దివంగత నటుడు, పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకు న్నారు. కృష్ణ కేవలం గొప్ప నటుడే కాదని, తెలుగు సినీ పరిశ్రమకు సరికొత్త మార్గాలు చూపిన గొప్ప ప్రయోగశీలి అని కొనియాడారు."తెలుగు సినీ పరిశ్రమకు నూతన పంథాలు చూపించి, కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న గొప్ప నటుడు పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ గారు. ఎప్పుడూ కొత్తదనాన్ని అన్వేషించిన ప్రయోగశీలి ఆయన. తెలుగు సినీ పరిశ్రమలో ఎంతోమందిని ఆదుకున్న గొప్ప మానవతావాది. కృష్ణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

కాగా, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తొలి జేమ్స్‌బాండ్, తొలి కౌబాయ్, తొలి సినిమాస్కోప్, స్టీరియోఫోనిక్ సౌండ్, 70ఎంఎం వంటి ఎన్నో సాహసోపేత ప్రయోగాలకు శ్రీకారం చుట్టిన ఘనత సూపర్ స్టార్ కృష్ణకే దక్కుతుంది. ఆయన వర్ధంతి సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు అభిమానులు కూడా ఆయనను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు.

## సీఐడీ విచారణకు హాజరైన రానా, యాంకర్ విష్ణుప్రియ

- మొదటి పేజి తరువాయి
చేసినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. విచారణలో భాగంగా ఆమె తన బ్యాంకు ఖాతా వివరాలతో పాటు, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా సిట్ అధికారులకు సమర్పించినట్లు తెలిసింది. ఈ ప్రమోషన్ల కోసం చేసుకున్న ఒప్పందాలు, వాటి ద్వారా పొందిన ఆదాయంపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు.ఈ కేసులో మొత్తం 29 మంది టాలీవుడ్ సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి. వీరిలో రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి వంటి వారు ఉన్నారు. రెండు రోజుల క్రితమే నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సిట్ ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా సీఐడీ సిట్ ఈ కేసు దర్యాప్తును చేపట్టింది. రాబోయే రోజుల్లో మరికొంతమంది సెలబ్రిటీలను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి

- మొదటి పేజి తరువాయి
చెన్నై, హైదరా బాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు."బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు.కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## 'ఐ-బొమ్మ' ద్వారా వందల కోట్లు ఆర్జించిన ఇమ్మడి రవి!

- మొదటి పేజి తరువాయి
తీసుకున్నారు. ఈ అరెస్టుతో పైరసీ సామ్రాజ్యంలో అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటైన ఐ-బొమ్మ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడినట్లయింది.

**పక్కా ప్లాన్‌తో పోలీసుల ఆపరేషన్**

విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులను కేంద్రంగా చేసుకుని ఐ-బొమ్మ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు ఫ్రాన్స్ నుంచి నగరానికి వస్తున్నాడన్న పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. అతడు కూకట్‌పల్లిలోని తన నివాసానికి చేరుకోగానే దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. రవి ఫ్లాట్‌లో జరిపిన సోదాల్లో కీలకమైన హార్డ్ డిస్క్‌లు, శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్లకు సంబంధించిన సమాచారం, ఇంకా అప్‌లోడ్ చేయని కొన్ని తాజా సినిమాల హెచ్‌డీ ప్రింట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా ఐ-బొమ్మ సర్వర్‌లను కూడా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఐ-బొమ్మ వెబ్‌సైట్‌కు కంటెంట్ అప్‌లోడ్ చేసే ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.

**రూ.22 వేల కోట్ల నష్టం.. భారీ పైరసీ సామ్రాజ్యం**

ఐ-బొమ్మ ద్వారా ఇమ్మడి రవి వందల కోట్ల రూపాయలు ఆర్జించినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేవలం తెలుగు సినిమాల పైరసీ ద్వారానే సినీ పరిశ్రమకు దాదాపు రూ.22 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. గతంలో తెలుగు ఫిల్మ్ యాంటీ-పైరసీ విభాగం ఫిర్యాదు చేసినప్పుడు, ఐ-బొమ్మ నిర్వాహకులు తమను పట్టుకోవడం అసాధ్యమంటూ పోలీసులకు బహిరంగంగానే సవాలు విసిరారు. ఈ సవాలును సీరియస్‌గా తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. గతంలో ఈ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు ఏజెంట్లను కూడా అరెస్టు చేసినట్లు సమాచారం.

**లోతుగా దర్యాప్తు.. వెలుగులోకి మరిన్ని నిజాలు?**


ప్రస్తుతం ఇమ్మడి రవిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ పైరసీ నెట్‌వర్క్‌ను అతడు ఒక్కడే నడిపాడా? లేక అతని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? దేశవిదేశాల్లోని అతని నెట్‌వర్క్ ఏ స్థాయిలో విస్తరించింది? అనే కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. మరో రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి, పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తామని సైబర్ క్రైమ్ అధికారులు తెలిపారు. ఏదేమైనా, ఈ అరెస్టు సినిమా పరిశ్రమకు పెద్ద ఊరటనిచ్చింది. పైరసీపై సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటంలో ఇది ఒక కీలక విజయంగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.




విశాఖలో జరిగిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో భాగంగా ఏపీ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన జీసీసీ, శ్రీ సిటీ స్టాళ్లను సందర్శించిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత. జీసీసీ స్టాల్ లో కాఫీ రుచి చూసి..అమోఘమని ప్రశంసించిన మంత్రి సవితమ్మ. కళంకారీ చీరలు, ఇతర కళారూపాల స్టాల్‌ను సందర్శించిన మంత్రి సవితమ్మ.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు..


**తిరుపతి పెన్ పవర్ నవంబర్ 15 :** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయణమైన భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి ఏర్పేడు మండలంలో ప్రసిద్ధి గాంచిన మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారీ క్లస్టర్ ప్రాశస్త్యాన్ని వివరించి శ్రీ వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందచేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ రేణిగుంట, నవంబర్ 15 : తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని నేటి శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగుపయనమైన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గారికి సాదర వీడ్కోలు లభించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పార్థసారథి, చిత్తూరు జిల్లా ఉమ్మడి జిల్లా జడ్జి అరుణ సారిక, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గారు ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను అందించారు.

# చిరస్మనీయులు శ్రీబిర్సాముండా



**అనంతపురం, పెన్ పవర్ నవంబర్ 15 :** భారతదేశ స్వాతంత్రోద్యమ సమయంలో దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గిరిజన యోధుడుశ్రీ బిర్సాముండ చరిత్రలో చిరస్మ నీయులుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు శ్రీభగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప డిఆర్ఓ మలోలా, గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి , బంజారా సంక్షేమ సమితి సీనియర్ నాయకులు కేశవ్ నాయక్ ఉమామహేశ్వరీ, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు జయంతి వేడుకలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజలను చేసి శ్రీ బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినీ బృందం ఆధ్వర్యంలో సాంప్రదాయ గిరిజన స్వాగత నృత్య ప్రదర్శనలు జరిగాయి.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ ఝార్ఖండ్ అటవీక ప్రాంతాలలో బ్రిటిష్ కాలంలో జరిగిన మినీ ఉద్యమానికి సారథ్యం వహించిన అతి తక్కువ వయసు కలిగిన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా అని తెలిపారు. పాతికేళ్లైనా రాకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన బిర్సా ముండా సాహసాలను స్మరించుకుంటూ భారత ప్రభుత్వం నవంబర్ 15వ తేదీని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమాజంలో గిరిజన ఆదివాసుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను రూపొందించి వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ బిర్సా ముండా జాతికి చేసిన సేవలను గుర్తించి నేడు ప్రభుత్వం జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజన కుటుంబాల్లోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వాటిపై అవగాహన కలిగి అర్హులైన వారందరూ పథకాలను తరువాయి 4లో..



## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ



**అనంతపురం, నవంబర్ 15 :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూపాల్గొనికార్యక్రమాలను విజయవంతం చేయాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలోని ప్రజలందరూసామాజిక బాధ్యతగా గుర్తించి పారిశుధ్య పనులపై ప్రత్యేకశ్రద్ధతీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవంగా భావించి ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత వాతావరణం ద్వారా ఆరోగ్యకర జీవనంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా తమ వంతు కృషి చేయాలంటూ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల,పెన్ పవర్ నవంబర్ 15 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పారిశుధ్య చర్యలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె గుర్తుచేశారు. డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణం లో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి శుభ్రత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తో పాటు జెసి, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.




## సంక్షేమ వసతి గృహాల్లో
## మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి...


### తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార నాణ్యతపై నిరంతర శ్రద్ధ అవసరం
### వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల,పెన్ పవర్ నవంబరు 15 :** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమనాథ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, 38 వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళ్తారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తవుతుందని... 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, వసతి గృహాల తరువాయి 5లో..


## వ్యర్థ రహిత జిల్లాగా తీర్చడమే లక్ష్యం..!







**కడప, పెన్ పవర్ నవంబర్ 14 :** వైయస్సార్ కడప జిల్లాను అన్ని ప్రామాణికల్లో వ్యర్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ సిరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్లో గ్రీన్ లీఫ్ రేటింగ్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహణలో ఉన్నటువంటి హొటల్స్, స్టే హోమ్స్ ధర్మసత్రాలలో ఉత్పన్నమయ్యే వ్యర్థ నీటిని.. వెస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా.. పర్యావరణానికి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, హాని లేకుండా నిర్వహిస్తున్నారా లేదా అన్న అంశంపై.. గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇచ్చేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు హొటల్లు, ధర్మసత్రాలు, స్టే హోమ్స్ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వేస్ట్ మేనేజ్మెంట్ లో మూడు ప్రధాన ప్రామాణికాలను పరిగణలోకి తీసుకొని స్వచ్ఛత రేటింగ్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకుగాను కమిటీ సభ్యులు తరచుగా ఆయన సంస్థల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సౌందర్యాత్మక విలువలకు ప్రతీకలు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థుల చిత్రాలు

### - వైవియు ఫైన్ ఆర్ట్స్ వర్క్ షాప్ ముగింపు సభలో ఆచార్య పద్మ









**కడప పెన్ పవర్ నవంబర్ 15 :** సౌందర్యాత్మక విలువలకు, సృజనాత్మకతకు ప్రతీకలుగా ఫైన్ ఆర్ట్స్ విద్యార్థుల చిత్రాలు నిలుస్తున్నాయని యోగివేమన విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పుత్తా పద్మ అన్నారు.

యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళా విభాగంలో వారం రోజుల "ఇంక్ "ఏ " పేరుతో ప్రింట్ మేకింగ్ వర్క్ షాప్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య పద్మ మాట్లాడుతూ వారం రోజులపాటు మీరు వుడ్ కట్ , పెచ్చింగ్ ద్వారా తయారుచేసిన చిత్రాలు ఆహుతులను కట్టిపడేస్తున్నాయన్నారు. సౌందర్యాత్మక విలువ, సృజనాత్మకతకు, వినూత్న ఆలోచనలకు అద్దం పడుతున్నాయని విద్యార్థులను నైపుణ్యాలను కొనియాడారు. లియోనార్డో డావిన్సీ వంటి గొప్ప చిత్రకారులుగా మీరంతా ఎదగాలంటూ ఆకాంక్షించారు. కళాకారుల ఎదుగుదలకు బారికెడ్లు ఉండవన్నారు. అంతర్ముఖులుగా ఉండవద్దని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని నూతన ప్రపంచం లోకి అడుగిడేలా ఆలోచనలు సాగాలన్నారు. ఇతర కళాశాల విద్యార్థులతో కలిసి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని అందుకు విశ్వవిద్యాలయం సహకరిస్తుందన్నారు.

**చిత్ర ప్రదర్శన :** ద్వారా విశ్వవిద్యాలయ ఖ్యాతి పెరగడంతో పాటు ఆర్థికపరమైన ప్రయోజనం లభిస్తుందన్నారు. లలిత కళల శాఖ విభాగాధిపతి డాక్టర్ మృత్యుంజయరావు చేస్తున్న కృషిని కొనియాడారు. వర్క్ షాప్ కన్వీనర్ లళిత కళల శాఖ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు మాట్లాడుతూ వారం రోజులపాటు తీరిక లేకుండా విద్యార్థులు కష్టపడ్డారని అందుకు నిదర్శనమే ఈ చిత్రాలన్నారు. విశ్వవిద్యాలయ అధికారుల నిరంతర ప్రోత్సాహమే ఇందుకు కారణమన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పనిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. రిసోర్స్ పర్సన్ తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎం. కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థుల ఆసక్తి మెచ్చుకోదగినదన్నారు. నేర్చుకోవాలన్న తపన వారిలో కనిపించిందన్నారు. వారం రోజుల శిక్షణలో తన అనుభవాలను వివరించారు. ప్రముఖ ప్రింట్మేకింగ్ నిపుణులు కళాకారులు చలపాక అప్పలాచారి మాట్లాడుతూ నిర్వహించింది ఒకే వర్క్ షాప్ అయినప్పటికీ రెండు అంశాల్లో విద్యార్థులు తర్ఫీదు పొందారున్నారు. విద్యార్థుల శ్రద్ధను ప్రశంసించారు. అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, బి ఈరప్ప ,ఏం వాసవి , వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి బరుణ్, అధ్యాపకులు మనోహర్ రావు మాట్లాడారు. అనంతరం వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ శాఖ అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, బి చిన్న రాయుడు, బి ఈరప్ప ,ఏం వాసవి ,ఎస్ చంటి, డా.కే రెడ్డి శేఖర్ రెడ్డి, వైయస్సార్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ అధ్యాపకులు పరమశివం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబీఏ విద్యార్థులకు ఫైనాన్స్‌పై అవగాహన



**కడప పెన్ పవర్ నవంబర్ 15 :** సంస్థ ఆర్థిక పని తీరు కొలవడంలో ముందుచూపు పాలన నైపుణ్యత అవసరమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇరాల లోకానంద రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ శాఖలో శనివారం ఫైనాన్స్ అంశంపై అవగాహన కల్పించారు. ఫైనాన్షియల్ అనలిటిక్స్ భావన, అనలిటిక్స్ రకాలు, కంపెనీ ఆర్థిక పనితీరును కొలవడంలో విశ్లేషణల ప్రాముఖ్యత, బాండ్ల రకాలు, బాండ్ల మూల్యాంకనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కామర్స్, లా అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వై. సుబ్బారాయుడు, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ పి.సరిత, ఇతర అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాక్ష్యం అంగన్వాడి పథకం ద్వారా వంట సామాగ్రి

### – కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





**కడప, పెన్ పవర్ నవంబర్ 14 :** జిల్లాలోని 720 అంగన్వాడీ కేంద్రాలకు సాక్ష్యం అంగన్వాడీ పథకం ద్వారా అంది వ్వాల్సిన వంట సామగ్రి, నిర్వహణకు అవసరమైన అన్నిరకాల వస్తువులను వాటి నాణ్యతను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జాయింట్ కలెక్టర్ అధితి సింగ్‌లు పరీక్షించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన, దీర్ఘకాలిక మన్నిక వచ్చే వస్తువులనే సరఫరా చేయాలన్నారు. నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా మరోసారి అన్ని రకాల బ్రాండెడ్ వస్తువులను పరిశీలించి ఆర్డర్ ఇవ్వాలని సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ ఛాంబర్ వద్దకు సంబంధిత వస్తుసామాగ్రిని పరిశీలనార్థం ఐసిడిఎస్ అధికారులు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ ఐసిడిఎస్ పీడి రమాదేవి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్‌కు లైసెన్సులు



**కడప పెన్ పవర్, నవంబర్ 14 :** జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం నిర్వహించే.. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లకు లైసెన్సింగ్ కొరకు జిల్లా స్థాయి ప్రతిపాదన కమిటీ సమావేశం శుక్రవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహణలో ఉన్న 6 చిల్డ్రన్ హోమ్స్ కు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫార్సు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐసిడిఎస్ పీడి రమాదేవి, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు పంట సాగుకి సంబంధించిన రైతులతో తప్పనిసరిగా ఎంఓయు చేసుకొని కాపీలను రైతులకు అందచేయాలి

### – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు,పెన్ పవర్ నవంబర్ 15 :** నవంబర్ 30 వ తేది నాటికి పొగాకు కంపెనీలు అన్ని రకాల పొగాకు పంట సాగు కి సంబంధించిన రైతులతో తప్పనిసరిగా ఎంఓయు చేసు కొని కాపీ లను రైతులకు అందచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పొగాకు కంపెనీ లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పొగాకు కు సంబంధించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచనల మేరకు రాబోయే రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో పొగాకు పంట సాగును పూర్తిగా నిషేధించబడినట్లు కలెక్టర్ తెలిపారు. అందువలన అన్ని పొగాకు కంపెనీలు / ఎగుమతిదారులు రైతులను ఈ నిషేధిత రకాల పొగాకు సాగు చేయడానికి ప్రోత్సహించకూడదు, అలాగే రైతులతో ఎటువంటి ఒప్పందం (లేదా కొనుగోలు ఒప్పందం కుదుర్చుకోరాదు అని కలెక్టర్ ఆదేశించారు. వైట్ బర్లీ రకం పొగాకు పంట సాగుపై నియంత్రణ అమలులో ఉందని, రైతులు మరియు పొగాకు కంపెనీలు తప్పనిసరిగా 100% బైబ్యాక్ ఒప్పందం కలిగిన అధికారిక ఒప్పందం లేదా చట్టబద్ధమైన %వీశీఖ% కుదుర్చుకోవాలని తెలిపారు. నవంబర్ 30 వ తేది నాటికి అన్ని రకాల మినహాయించి) పొగాకు పంట సాగు కి సంబంధించి పొగాకు కంపెనీలు రైతులతో తప్పనిసరిగా ఎంఓయు చేసుకొని కాపీ లను రైతులకు అందచేయాలని మరియు సంబంధిత వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు కూడా ఇవ్వాలని కలెక్టర్ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. పొగాకు సంబంధించిన టాస్క్ ఫోర్స్ కమిటీ లు డివిజన్, మండల స్థాయిలో కూడా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా రైతుల నుండి కూడా ఒకరు ఈ కమిటీ సమావేశంలో పాల్గొనే విధంగా చూడాలన్నారు.. తద్వారా రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు ఇక్కడ ప్రస్తావించినట్లయితే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు పొగాకు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు గ్రామ పంచాయతీలో

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**అనంతపురం, పెన్ పవర్ నవంబర్ 15 :** ఆత్మకూరు గ్రామ పంచాయతీలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పంచాయతీలోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్, డ్వామా పీడీ సలీం భాష, తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతపై జిల్లా అధికారులు అందరూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. స్కూల్ విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు మండల గ్రామ స్థాయి అధికారులు అందరూ కలిసి సభా వేదిక వరకు ర్యాలీలో పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత – సమాజ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదించారు. హ్యాండ్ వాష్ విధానం అంటే చేతులు 5 రకాలుగా ఏవిధంగా కడుక్కోవాలి

### వ్యక్తిగత పరిశుభ్రత – సమాజ పరిశుభ్రత

అనేది స్కూల్ విద్యార్థులు ద్వారా చేసి చూపించడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ ను సత్కరించి వారికి మొక్కలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ప్రజా ప్రతినిధులు మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లతో కలిసి పాల్గొన్నారు.



## ప్రతి బుధ, గురువారాలలో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో మండలాల పర్యటనలు తప్పక నిర్వహించాలి

### మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి : డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్

**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 15:** మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి బుధ, గురువారాల్లో హెచ్ఓడి ల తో కలసి మండల కార్యాలయాల క్షేత్ర స్థాయి పర్యటిన చేయాలని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర అంశాల పై శనివారం జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులతో డిఆర్ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాడిఆర్ఓమాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి వారం మండల ప్రత్యేక అధికారులు సందర్శించాల్సిన ఒక సంస్థ (%ూఔజ/ ాఎజ%/ పాఠశాలలు/ హాస్టళ్లు/ %ూనూ=%/ సచివాలయం/ డ్రైనేజీ వ్యవస్థ ను సందర్శించాలని తెలిపారు. ప్రతి మంగళవారం సందర్శించాల్సిన సంస్థను %ూణ%ల సమూహంలో పోస్ట్ చేస్తారన్నారు. ప్రతి వారం వారి సందర్శన సమయంలో మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి బుధవారం లేదా గురువారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పేర్కొన్న సంస్థను సందర్శించి, ప్రతి వారం గురువారం సాయంత్రం ముందు స్ప్రెడ్‌షీట్‌ను తయారుచేసి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని తెలిపారు.

సందర్శన సమయంలో ఏవైనా లోపాలను గుర్తిస్తే, సంబంధిత మండల ప్రత్యేక అధికారి ప్రతిపాదనలను సంబంధిత %ూణ (ఐఔడజఔడజూ/ఐవీడనూ/ఐజూ%/ జిల్లా ఎస్ సి సంక్షేమం మరియు సాధికారత అధికారి/ జిల్లా బి సి సంక్షేమం మరియు సాధికారత అధికారి/%ూజు, =ఔూ/ఐూ%) వారికి పంపాలన్నారు.

సంబంధిత %ూణ% స్ప్రెడ్‌షీట్ ప్రకారం ఆర్థిక సమస్యలు/ఆర్థికేతర సమస్యలను ఏకీకృతం చేసి, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ వారికి నివేదికను సమర్పించాలని తెలిపారు.

మండల స్థాయి గ్రీవెన్స్ ల పరిష్కారం పై దృష్టి సారించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు ఖచ్చితమైన నాణ్యమైన పరిష్కారం చూపేలా చర్యలు చూపెట్టాలన్నారు.

## చిరస్మనీయులు శ్రీబిర్సాముండా

(3వ పేజీ తరువాయి) సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధర్తీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజనాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శ్రీ బర్సాముండా జీవిత చరిత్ర ను విద్యార్థులకు తెలియజేస్తూ మంచి విద్యా బోధనలను నేర్పించాలనిఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా 1858 – 94 నాటి సర్దారీ ఉద్యమం ఫలితంగా గిరిజన సమాజంలో అనేక మార్పులుచైతన్యవచ్చిందన్నారు. తాను కూడా గతంలో అనేకప్రాంతాల్లోపనిచేసినప్పుడు గిరిజనుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం కూడా జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిశీలించి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తానని గిరిజనుల సంక్షేమం కోసం తన వంతు సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నేతృత్వంలో గిరిజనుల అభివృద్ధికి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ బిర్సా ముండా జయంతిని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ఆధునిక వ్యవస్థలు ఏర్పడక ముందే ఎన్నో సవాలను ఎదుర్కొంటూ ఈ భూమిని ప్రకృతిని రక్షించిన ఆదివాసి వీరులలో శ్రీ బిర్సా ముండా ప్రముఖుడని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అనేకచోట్ల నేడు ఈ మహనీయుని జయంతి వేడుకలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గిరిజన ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. అలాగే శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. అనంతపురం నవోదయ కాలనీలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సందర్భంగా వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఈనెల 1 తేదీ నుంచి నేటి వరకు జయంతి కార్యక్రమాల్లో భాగంగా ఆయా పాఠశాలలు వసతి గృహాల్లో విద్యార్థులకు ఆటపాట క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు రవి నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అనిల్ ,శంకర్, ఇందిరా, రంగనాయకులు ,తదితరులు గిరిజన పాఠశాలల విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## కడప రైల్వే స్టేషన్ రెండవ ప్లాట్ ఫారంపై యువకుడు మరణం



**కడప పెన్ పవర్ నవంబర్ 15 :** కడప రైల్వే స్టేషన్ రెండవ క్లబ్ ఫారం లో యువకుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు కింద పడి, పట్టాలు దాటుతున్న యువకుడు స్లోగా వస్తుందిలే రైలు అనుకున్నాడు. ప్లాట్ ఫారం మీద నుండి దిగే సరికి అంతలోనే రైలు కింద పడ్డ యువకుడు. రైలు పట్టాలలో రైలు కింద పడి దుర్మరణం చెంది, పక్కన పడి గుర్తు తెలియని యువకుడు. అతని వయసు 30 సంవత్సరాల లోపు.

## ప్లాస్మా ట్రీట్మెంట్ చేయడం ద్వారా పంటల దిగుబడి

### వైవియుని సందర్శించిన ఐఐఎస్‌సి బెంగళూర్ ప్రొఫెసర్






**కడప పెన్ పవర్ నవంబర్ 15 :** ప్లాస్మా ట్రీట్మెంట్ చేయడం ద్వారా పంటల దిగుబడి పెంచవచ్చని బెంగళూర్ ఐ ఐ ఎస్ సి ప్రొఫెసర్ బి.ఎస్ రజినీకాంత్ అన్నారు. వైవీయూ లో శనివారం "విత్తనాల ప్లాస్మా ట్రీట్మెంట్ " అనే అంశంపై శాస్త్రీయ ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా జెనిటిక్స్ అండ్ జీనోమిక్స్ విద్యార్థులు ఐఐఎస్‌సిలో ఇంటర్న్ షిప్ లో పాల్గొన్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో జేనిటిక్స్ జీనోమిక్స్ హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.మునికుమారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించగా డాక్టర్ రమేష్,డాక్టర్ యల్ దాక్షయిని,డాక్టర్ పి.ఉస్మన్ భాష, మైక్రో బయాలజీ హెడ్ డాక్టర్ శుభోష్ చంద్ర సహకారం అందించారు. ఈ సెమినార్ లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ పి ఏం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ టి.చంద్రశేఖర్, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ విజయరాఘవ ప్రసాద్,ప్రొఫెసర్ విజయ లక్ష్మి, ప్రొఫెసర్ వీరాంజనేయ రెడ్డి,ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ రియజున్నిస, డ్రాక్టర్ రామకృష్ణ ఇతర బోధన బోధనేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు


# గట్టిగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 15 :** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాల్య వివాహాల నిర్మూలన,వరకట్న నిషేధం అంశంపై సంబంధించి జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు,పోలీస్ అధికారులు, ఎన్జీవో లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలపైన విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎడ్యుకేషన్, పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవో లు ఈ అంశంలో కీలకంగా పని చేయాలన్నారు. పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి పూర్తిగా వివరించాలని చెప్పామని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా పిల్లలకు చెప్పాలని సూచించామని, కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు కూడా వివరించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయంలో మహిళా పోలీస్ ద్వారా బాల్యవివాహాలు జరుగుతున్న అంశంపై వివరాలు సేకరించి, గ్రామ స్థాయి కమిటీలు ఫాలో అప్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం –1961 అమలు పై చర్చిస్తూ, ఎక్కడెక్కడ కేసులు ఎక్కువగా రికార్డు అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో ఎక్కువగా కేసు లు రికార్డు అయ్యాయని ఐసిడిఎస్ పిడి తెలిపారు. వరకట్నం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ప్రస్తుత కాలంలోనూ కొనసాగడం పట్ల కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.. ఈ ఈ అంశంలో తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు, ఆదోని ఆర్.డి.ఓ లు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, , ఐసీడీఎస్ పిడి విజయ,ఎన్‌జీఓలు పాల్గొన్నారు.

"ప్రేమలో ఆశకు చోటు లేదు, కానీ కృతజ్ఞతకు మాత్రం ఉంటుంది. అందుకే ప్రేమ మానవ ఉదాత్తతకు పరాకాష్ట."

~ దాజీ




"విశ్వాసం మన అస్తిత్వానికి పునాది. విశ్వాసమే లేకుంటే, అది గాలి, వానల దయపై నిలబడే పునాది లేని ఇల్లు వంటిది."

- చారిజీ

"సంతోషం యొక్క రహస్యం, మనస్సు యొక్క కార్యాకలాపాలను నిలకడగా, స్థిరంగా ఉంచడంలో ఉంటుంది "

~ లాలాజీ

# విమ్స్ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

* వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం:విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు




**విశాఖ తూర్పు, పెన్ పవర్,నవంబరు 15**:వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని విశాఖ ఇనిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు.కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని, అనారోగ్యానికి గల కారణాల్లో వ్యక్తిగత అశుభ్రత ఒకటి అని కోవిడ్ టైం లో కూడా వ్యక్తిగత శుభ్రత అనేది ఎంత అవసరమో అనేది మన అందరికీ తెలియవచ్చిందని, మన వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సామాజిక పరిశుభ్రతకు కృషి చేయాలి అన్నారు.నిరంతరం చేతులు, కాళ్లు శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# దుప్పితూరులో భూ అక్రమణ

* పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు




**విశాఖ పెన్ పవర్ నవంబర్ 15:**అనకాపల్లి జిల్లా, అత్యుతాపురం మండలం, దుప్పితూరు గ్రామం సర్వే నెం. 40-2 లో కోట్ల విలువైన భూములను కూండ్రపు సత్య,పైలా వెంకట స్వామి అలియాస్ బాబు వగైరాలు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని,భూ యజమానలు, బాధితులు

విజయనగరం కు చెందిన భీమరశెట్టి రమణ బాబు, భీమరశెట్టి లక్ష్మి నారీమణి ఆరోపించారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 11 ఎకరాల,23.5 సెంట్లు భూమిని, తాము కొనుగోలు చేశామని,ఈ భూమి 2004 మే 28న ఎలమంచిలి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో తమ ఇద్దరితోపాటు పెంటకోట రామ జోగినాయుడు అను వ్యక్తితో కలిపి మొత్తం ముగ్గురికి రిజిస్టర్ కాబడి, నాటి నుంచి నేటి వరకు తమ సంపూర్ణ హక్కు భుక్తంలో ఉందని తెలిపారు. ఈ భూమిపై వివాదం తల ఎత్తిన సందర్భంలో తాము హైకోర్టు, ఆ తర్వాత సుప్రీం కోర్టు లను ఆశ్రయించగా, తమకు అనుకూలంగా తీర్పు రావడం, భూమి తమ ఆధీనంలో ఉండడం, తామే హక్కు దారులుగా కొనసాగుతూ ఉండడం జరుగుతుందన్నారు. అయితే కూండ్రపు సత్య, పైలా వెంకట స్వామి అలియాస్ బాబు వగైరాలు భూ-దురాక్రమణ చేయుటకు ప్రయత్నించగా తాము అచ్యుతాపురం పోలీసులకు, తహసీల్దార్ నెల రోజుల క్రితం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.తహసీల్దార్ 145 నోటీసులు జారీ చేయటం జరిగిందన్నారు. అయితే భూ-ఆక్రమణదారులైన కూండ్రపు సత్య, పైలా వెంకటస్వామి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తప్పుడు సమాచారం ఇచ్చి, తప్పుడు ఫిర్యాదు చేసి తప్పుదోవ పట్టించారన్నారు. అయితే ఈ విషయంలో తమ వైపు , ప్రజల వైపు, న్యాయబద్ధం గా వ్యవహరిచే యలమంచలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పై బురద చిమ్మి, లేనిపోని ఆరోపనులు చేసి మీడియా ద్వారా తప్పుడు వార్తలు రాయిస్తూ వ్యవస్తను తప్పు తోవ పట్టిస్తున్నారన్నారు.

ప్రతినిదులు చేస్తున్న తప్పుడు ప్రకటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

# పెదవలస జి టి డబ్ల్యూహెచ్ పాఠశాలను పరిశీలించిన సర్పంచ్ కృష్ణవంశీ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 15**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో జనసేన పార్టీ సర్పంచ్ పి. కృష్ణవంశీ పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాల విద్యార్థులతో కొంతసేపు సమావేశమై వారితో మాట్లాడారు.సర్పంచ్ కృష్ణవంశీ విద్యార్థుల భోజన పథకం సక్రమంగా అమలు కావడంపై దృష్టి పెట్టారు. మెనూ ప్రకారం భోజనాలు సమయానికి అందించబడేలా, ముఖ్యంగా పప్పులు, పెరుగు ప్యాకెట్లు వంటి అవసరమైన వస్తువులు తప్పకుండా పిల్లలకు ఇవ్వాలని, కాల పరిమితి చెల్లిన వాటిని విద్యార్థులకు ఇవ్వవద్దు అని వార్డెన్‌కి సూచించారు.అతని సూచనల ప్రకారం భోజన పథకం సక్రమంగా అమలులో ఉండాలని మరియు మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి. కృష్ణవంశీతో పాటు పిసా ఉపాధ్యక్షులు దొరబాబు, కూటమి నాయకులు గిరిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మ కోట పంచాయతీ గ్రామాలలో ప్రజా ఉద్యమ దిశగా కోటి సంతకాల కార్యక్రమం లో ఎమ్మెల్యే రేగం.





**అనంతగిరి, నవంబర్ 15. పెన్ పవర్** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' శనివారం గుమ్మ కోట పంచాయతీ చిప్పపల్లి గ్రామంలో అనంతగిరి మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ సమక్షంలో అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్యవిద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుఆటులోకి తేవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను మంజూరు చేస్తే, ఇపుదు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టే కుట్రలను కూటమి ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. అనంతరం వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్కు నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం భీమవరం పీహెచ్సీ సందర్శించి రోగులను పరామర్శించారు. వైద్యులు అనుదీప్, నాయుడు తో కలిసి ఆసుపత్రి విభాగాలను పరిశీలించారు పరిశీలించారు.

**రూ.3 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గుమ్మ కోట పంచాయతీ భీమవరం గ్రామం ఎస్సీ కాలనీలో మండల పరిషత్ నిధులు మూడు లక్షల రూపాయలతో 50 మీటర్లు మరుగు కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే మత్స్యలింగం,అనంతగిరి మండల ఎంపీపీ నీలవేణి తో కలిసి శంకుస్థాపన చేశారు.

**ఆదివాసీల ఆరాధ్య దైవం భిర్సాముండ ఎమ్మెల్యే రేగం**

ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని అరుకు శాసనసభ్యులు వేగంఅరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం తెలిపారు. అనంతగిరి మండలంలోని గుమ్మకోట గ్రామ గ్రామ సచివాలయంలో శనివారం జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మచిలింగం, అనంతగిరి మండలం ఎంపీపీ నీలవేణి పాల్గొన్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుమ్మకోట గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను పుస్తకాలు చదివిస్తూ సామర్థ్యాలపై ప్రిన్సిపల్ శ్రీనివాసరావుతో మాట్లాడారు. అనంతరం స్టాక్ రూమ్ రికార్డుల నిర్వహణపై తనిఖీ చేసి సంతృప్తి వ్యక్త పరిచి పాఠశాల ప్రాంగణంలో ఎంపీపీ తో కలిసి మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో శెట్టి నీలవేణి ఎంపీపీ అనంతగిరి,పాడి కృష్ణమూర్తి మండల ఉపాధ్యక్షులు,పాంగి అప్పారావు పోరం అధ్యక్షులు,ఎం కృష్ణ మండల వార్డ్ మెంబర్,దూరు గంగన్న దొర మాజీ జెడ్పిటిసి సభ్యులు,సెంబి సన్యాసిరావు సర్పంచ్ వాలాసి,కొర్ర లక్ష్మణరావు,యస్ అశోక్ ఎంపీటీసీ గుమ్మకోట,టి రాంబాబు,పట్నాయక్ చందు,జన్ని చిన్నయ్య మాజీ సర్పంచ్ భింపోల,మామిడి అప్పలకొండ వైస్ ప్రెసిడెంట్,పి మహేష్ యస్ సుందర్ రావు,వైఎస్ఆర్ సీపీ నాయకులు,సోడేపలి బుటాన్న, సర్పంచ్ వెంగాడ,జన్ని కనయ్య వైస్ ప్రెసిడెంట్,బి శంకర్ రావు వార్డ్ మెంబర్ చిప్పపల్లి,సిహెచ్ సన్యాసిరావు మండల కార్యవర్గ సభ్యులు,కె ప్రసాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు,అంటిపర్తి పెంటయ్య, గ్రమకమిటి అధ్యక్షులు,ఎం కృష్ణారావు వార్డ్ మెంబర్ బొంత శంకర్రావు బంటు శంకర్రావుసర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**విశాఖ తూర్పు, పెన్ పవర్, నవంబరు 15**:జీవీఎంసీ 13వ వార్డు విష్ణుపురి కాలనీ లో జీవీఎంసీ నిధులతో జరుగుతున్న సిసి రోడ్లు పనులను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవీఎంసీ ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను వార్డులో చేపట్టమని,దానిలో భాగంగా విష్ణుపురి కాలనీలో రోడ్లు కాలువలు నిర్మాణ పనులను ఆమె శనివారం రోడ్లు కాలువలు పనులు త్వరితగతిని పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కొండల రాజు,దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కుంబిరిపడలో బిర్సాముండా జయంతి వేడుకలు

పంచాయతీ కార్యదర్శి వి చిన్నన్న, తెదేపా యూనిట్ ఇన్చార్జి సిహెచ్ బాపూజీ.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 15.**మండలంలొ గల మాకవరం పంచాయతీ, కుంబిరిపడ గ్రామంలో భగవాన్ బిర్సా ముండా 150జయంతి వేడుకలు టిడిపి యూనిట్ ఇంచార్జి చెండా బాబూజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా జయంతి వేడుకల్లో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి వి చిన్నన్న, బాపూజీలు మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో బ్రిటీష్ ఆధిపత్యం అణచివేతకు వ్యతిరేకంగా భూమి భుక్తి విముక్తి కోసం ఆయుధం పట్టి ఉద్యమాలకు, పోరాటాలకు పురుడు పోసిన ఆదివాసి నేత బిర్సాముండా అని వారు అన్నారు. ఆదివాసి గిరిజనులందరూ బిర్సా ముండాకు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బిర్సాముండా చరిత్ర ఒక ప్రధాన ఘట్టంగా వారు అభివర్ణించారు. జార?ండ్ రాష్ట్రం, రాంచి సమీపంలో గల ఉలిహాటు ప్రాంతంలో 1875 నవంబర్ 15న జన్మించారని, చిన్నతనం నుండి పోరాటాలపై ఆసక్తి కలిగి భారత స్వాతంత్ర్య సమరంలో బిర్షముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని వారు అన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నేతలు కే గణపతి, రామ్ చందర్, నగేష్, క్రాంతి కుమార్, ప్రహ్లాద్, మోహన్ బాబు, హరి బందు, రామదాసు, విఆర్పి సూరి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 30వ వార్డులో వైసీపీకి భారీ ఎదురుదెబ్బ





**100 మందికి పైగా జనసేనలో చేరిక**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 15 :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన శక్తి మరింత పెరుగుతోంది. శనివారం నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 30వ వార్డు సత్యనారాయణ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరివాడ ఆనంద్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి మహిళలు, యువకులు సహా దాదాపు 100 మంది జనసేనలో చేరారు.ఈ చేరిక కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ హాజరై కొత్తగా చేరిన వారిని ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు, వంశీ కృష్ణ శ్రీనివాస్ గారి అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షించడంతో జనసేనలో చేరినట్లు సాలిపేట ప్రాంతానికి చెందిన ఎల్.రాజు, జనార్ధన్, వినయ్, అప్పల రాజు, యేసు, నాగరాజు, ఎం.వి.ఎస్. ఎన్.మూ ర్తి, పి.కృష్ణ, రాజేష్, కిరణ్, ఈశ్వరరావు, లక్ష్మి, మంగవేణి, త్రివేణి తదితరులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 30వ వార్డులో జనసేన బలమైన నాయకత్వం ఏర్పడింది. నాయకత్వం బలంగా ఉన్న చోటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. అందుకే ప్రజలు జనసేన వైపు ఆకర్షితులవుతు న్నారు. పవన్ కళ్యాణ్ గారు ఎల్లప్పుడూ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని చెబుతారు. మీకు ఏ సమస్య వచ్చినా నేను మీకు అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 30వ వార్డు జనసేన అధ్య క్షులు యజ్ఞశ్రీ, నాయకులు జన, వినయ్, శంకర్, జనసేన సైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

# కీలక మలుపులు తిరుగుతున్న పరకామణికేసు



**తిరుమల, నవంబర్ 15, పెన్ పవర్:** :తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక ఫిర్యాదుదారు సతీష్ కుమార్ అనుమానాస్పదంగా చనిపోయారు. ఆయన మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్ఓ). ఈ ఘటన నవంబర్ 13, 2025న జరిగింది.
అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి గ్రామం వద్ద రైల్వే ట్రాక్ మీద ఆయన మృతదేహం దొరికింది. సతీష్ కుమార్ వయసు 45 సంవత్సరాలు. తిరుపతి సమీపంలో నివసించేవారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉదయం 7 గంటల సమయంలో స్థానికులు మృతదేహాన్ని చూశారు. రైలు ఢీకొని చనిపోయినట్లు కనిపించినా, శరీరంపై గాయాలు అసహజంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తాడిపత్రి పోలీసులు అనుమానాస్పద మరణం కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించారు. ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోంది. కుటుంబ సభ్యులు ఆత్మహత్య కాదని, హత్యే అని చెబుతున్నారు. పరకామణి చోరీ కేసు 2023 ఏప్రిల్‌లో మొదలైంది. భక్తులు సమర్పించిన బంగారు, నగలు, విదేశీడాలర్లను రవికుమార్ అనే పెద్దజీయర్ మఠం ఉద్యోగి దొంగిలిస్తూండగా పట్టుకున్నారు. ఆయనపై సతీష్ కుమార్ మొదటి ఫిర్యాదు చేశారు. పెద్ద జీయర్ మఠం గుమస్తా రవి కుమార్ 920 అమెరికన్ డాలర్లు దొంగిలిస్తూ దొరికిపోయారని కేసు నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రవికుమార్ తో లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్నారు. దొంగతో రాజీ చేసుకోవడం ఏమిటన్న విమర్శలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2025 అక్టోబర్‌లో హైకోర్టు ఆదేశంతో సీఐడీ దర్యాప్తు మొదలైంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో బృందం విచారణ ప్రారంభించారు. రవికుమార్ ఆస్తులను కొన్ని టీటీడీ పేరన రిజిస్టర్ చేసి..మిగతా పెద్ద మొత్తంలో ఆస్తులను ఇతర వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ అధికారులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సతీష్ కుమార్‌ను నవంబర్ 6న తిరుపతి పద్మావతి అతిథి గృహంలో విచారించారు. మరోసారి హాజరు కావాలని నోటీసు ఇచ్చారు. ఆ తర్వాతే ఆయన చనిపోయారు. దీంతో హత్య అనుమానం పెరిగింది. సతీష్ మొబైల్, వాహనం ఇతర విషయాలను సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నారు.సతీష్ కుమార్ ను ఎవరైనా హత్య చేశారా.. పరకామణి కేసులో ఆయన ఎవరి ఒత్తిడితో రాజీ చేసుకున్నారు.. రవికుమార్ ఆస్తులను ఎవరెవరు రాయించుకున్నారన్నది ఆయనకు తెలిసే అవకాశం ఉంది. ఒత్తిడి చేసిన పెద్దలే.. అసలు నిందితులు అవుతారు. ఆ విషయాలన్నీ సతీష్ కుమార్ బయట పెడితే.. కేసు చిక్కుముడి వీడిపోతుంది. ఇలాంటి సమయంలో ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం సంచలనంగా మారింది

# డ్రోన్ ట్యాక్సీలు...

**కర్నూలు, నవంబర్ 15, పెన్ పవర్:** ఏపీవాసులకు సీఎం చంద్రబాబు శుభవార్త వినిపించారు. ఏపీలో త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. విశాఖ సీఐఐ సదస్సులో మాట్లాడిన చంద్రబాబు.. డ్రోన్ ట్యాక్సీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ.. తిరుపతి, సత్యసాయి జిల్లాలలో స్పేస్ సిటీలను అభివృద్ధి చేయనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఏపీని పెట్టుబడులకు గేట్ వేగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు సీఐఐ సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అలాగే 2,500 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. ఏపీ ప్రభుత్వం టెక్నాలజీ రంగం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఏరో స్పేస్, డ్రోన్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్న సంగతిని చంద్రబాబు వివరించారు. మరోవైపు చంద్రబాబు ప్రకటన తర్వాత డ్రోన్ ట్యాక్సీ అంటే ఏమిటనే దానిపై చర్చ మొదలైందిడ్రోన్ ట్యాక్సీ అనేది ఓ ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్. ఇది రిమోటెడ్‌గా లేదంటే స్వయంగా పనిచేస్తుంది. డ్రోన్ ట్యాక్సీ సాయంతో ప్రయాణికులను, సరుకులను రవాణా చేస్తుంటారు. డ్రోన్ ట్యాక్సీనే ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వెహికల్ అని పిలుస్తుంటారు. రవాణాకు వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందించేందుకు ప్రపంచంలోని పలు దేశాలు ఈ డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తున్నాయి. చైనా వంటి కొన్ని దేశాలలో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.మరోవైపు డ్రోన్ టాక్సీలు హెలికాప్టర్ల మాదిరిగానే పనిచేస్తాయి. అయితే పైలెట్ సాయం లేకుండానే తక్కువ దూరం ప్రయాణాలకు ఇవి ఉపయోగపడుతుంటాయి. ప్రయాణికులకు ఒకచోట నుంచి మరోచోటకు వేగంగా తీసుకెళ్లటంలో డ్రోన్ ట్యాక్సీలు ఉపయోగపడుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలకు కూడా చెక్ పెట్టొచ్చని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. విశాఖపట్నం సీఐఐ సదస్సు వేదికగా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా వర్చువల్‌గా ఈ కార్యక్రమం జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని నిర్మించనున్నారు. మొత్తంగా 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం జరగనుంది. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో టెస్టింగ్- సర్టిఫికేషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తారు.అలాగే 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చేలా సౌకర్యాలు కల్పిస్తారు. ఇక తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. స్పేస్ సిటీ వలన 10 సంవత్సరాలలో రూ.25వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా. అలాగే 35 వేల మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఈ డ్రోన్ సిటీ , స్పేస్ సిటీలకు కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరారు.

# ఎల్ఆర్ఎస్ కు జనవరి 23 వరకు గడువు

**విజయవాడ, నవంబర్ 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) గడువును వచ్చే ఏడాది జనవరి 23 వరకు పొడిగించింది. అనధికారిక ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ఇది మంచి అవకాశం. 2025 జూన్ 30కి ముందు కొనుగోలు చేసిన ప్లాట్లకు ఈ పథకం వర్తిస్తుంది. ఇంటి స్థలాలకు ఓపెన్ స్పేస్ ఛార్జీలో 50% రాయితీ కూడా అందిస్తున్నారు. ఈలోపు అనధికారికంగా ఉన్న ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఎల్ఆర్ఎస్ ద్వారా అనధికార లేఔట్లలో స్థలాలు కొన్న వారికి మంచి అవకాశం వచ్చిందనే చెప్పాలి. కొంతమంది అమాయకంగా అనుమతులు లేని లేఔట్‌లలో స్థలాలు కొనుగోలు చేసి మోసపోతున్నారు. ఈఎంఐ ఆప్షన్, తక్కువ ధరకు వస్తుందని కొనుగోలు చేయడం వల్లే ఇలా జరుగుతోంది. వారికి కూడా ఎల్ఆర్ఎస్‌తో ఎంతో ఉపయోగం.ఇలా అనధికారిక లేఔట్‌లో స్థలాలు కొనుగోలుచేసేవారు ఎల్ఆర్ఎస్ వినియోగించుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం 2025 జూన్ 30కి ముందు కొనుగోలు చేసిన ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పించింది. వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు ఈ ఏడాది అక్టోబర్ 23 పూర్తైంది.. కానీ మరోసారి 2026 జనవరి 23 వరకు పొడిగించింది. దీని కోసంఎల్‌టీపీ (లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వం చెప్పిన పీనలైజేషన్, ఇతరత్రా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.స్థలం మీదే మీకు హక్కు ఉందని చూపించడానికి, 2025 జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలతో పాటు, మీ స్థలం ఎంత ఉందో, దాని చుట్టూ ఏమున్నాయో, పక్కనున్న రోడ్లు ఎంత వెడల్పు ఉన్నాయో తెలిపే సైట్ ప్లాన్‌ను కూడా జతచేయాలి. అంతేకాకుండా, సబ్‌రిజిస్ట్రార్ సంతకం చేసిన ఈసీ మరియు మార్కెట్ విలువ సర్టిఫికేట్ కూడా అవసరం. భూమిని ఒక అవసరం నుంచి మరో అవసరానికి మార్చినట్లు తెలిపే ల్యాండ్ యూజ్ కన్వర్షన్ సర్టిఫికేట్ కూడా చూపించాలి. వీటితో పాటు, ఏదైనా నష్టం జరిగితే బాధ్యత వహిస్తామని తెలిపే ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ కోసం చేసుకున్న ఒప్పంద పత్రం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పత్రాలన్నీ సమర్పించడం ద్వారా స్థలంపై మీ యాజమాన్యాన్ని ధృవీకరించుకోవచ్చు.ఒకవేళ ఎల్ఆర్ఎస్ కింద ఇంటి స్థలాలు క్రమబద్ధీకరించుకుంటే.. వారికి ప్రభుత్వం బంపరాఫర్ ప్రకటించింది. ఓపెన్ స్పేస్ ఛార్జిలో 50% రాయితీ ఇస్తోంది. ఖాళీ స్థలాలపై నిబంధనల ప్రకారం 14% ఛార్జీలు ఉంటే.. ప్రస్తుతం 7% చెల్లిస్తే సరిపోతుంది. ఈ దరఖాస్తులు భారీగా వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని.. ప్రభుత్వం మరోసారి గడువు పెంచే అవకాశం లేదంటున్నారు. ఒకవేళ క్రమబద్ధీకరించుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. అనధికారిక లేఔట్లలో నిర్మాణాలు చేపట్టాలంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వదు. ఒకవేళ ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినా చట్టవిరుద్ధం.. వాటిని కూల్చేస్తారు. అమ్మకాలు, కొనుగోలుకు ఛాన్స్ లేకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిషేధిత భూముల జాబితాలో చేర్చేస్తారు. అలాగే ఖాళీ స్థలాలకు వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) వేయరు. ఒకవేళ ఇల్లు నిర్మించుకోవాలనుకుంటే.. బ్యాంకుల నుంచి రుణాలు కూడా రావు. తాత్కాలిక నిర్మాణాలకు కూడా నంబర్లు ఇవ్వరు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఆ లేఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించదు.

# సత్తా చాటిన విశాఖ పోర్టు



**విశాఖపట్టణం, నవంబర్ 15, పెన్ పవర్:**
విశాఖ పోర్టు సత్తా చాటింది. స్వచ్ఛత కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 2024 ఏడాదికి గానూ.. ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. విశాఖ పోర్టు అథారిటీ.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, మొక్కలు నాటడం, సఫాయి మిత్రసురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని పోర్టు ఛైర్మన్ ఎం అంగముత్తు తెలిపారు. గతేడాది మూడో స్థానంలో నిలిచిన విశాఖ పోర్టు.. ఈసారి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.విశాఖపట్నం పోర్టు సత్తా చాటింది. స్వచ్ఛ కార్యక్రమాల్లో విశాఖ పోర్టు అథారిటీ .. దేశంలోని పరిశ్రమల విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న మేజర్ పోర్టులతో పోటీపడీ మరీ తొలి స్థానంలో నిలిచింది. ముంబయిలో జరిగిన కార్యక్రమంలో ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్.. విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తుకు స్వచ్ఛత అవార్డు ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్స్ కార్యక్రమంలో.. 2024 ఏడాదికి గానూ విశాఖ పోర్టుకు ఈ అవార్డు లభించింది.అవార్డు తీసుకున్న సందర్భందా ఎం అంగముత్తు మాట్లాడారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సూచించిన విధంగా మొక్కలు నాటించి, సఫాయి మిత్రసురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. కాగా స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్స్ 2023 ఎడిషన్‌లో.. విశాఖ పోర్టు జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. ఈసారి ప్రధాన ఓడరేవులతో పోటీ పడి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. స్వచ్ఛత మిషన్ పట్ల వీపీఏ నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనం అని చెప్పారు. దాని వల్లే వీపీఏ.. 2024లో అగ్రస్థానానికి చేరుకుందన్నారు.ఈ స్వచ్ఛత అవార్డు.. పర్యావరణ సంరక్షణ, స్థిరమైన ఓడరేవు కార్యకలాపాల్లో.. విశాఖ పోర్టు నాయకత్వాన్ని బలోపేతం చేసిందని అంగముత్తు పేర్కొన్నారు. ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, పీపీపీ నిర్వాహకులు, కార్మిక సంఘాల నాయకుల సహాయ, సహకారాలతో ఇలాంటి లక్ష్యాలు సాధిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్, చీఫ్ ఇంజినీర్ ఎస్ఎస్ఆర్‌సీ మూర్తి, సీఎంఈ రాంప్రసాద్, సీఎంఓ డాక్టర్ ఎస్ ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.మరోవైపు, గతేడాది విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు సృష్టించింది. సరుకు రవాణాకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 249 రోజులకు గానూ 55 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసినట్లు ఎం అంగముత్తు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తంలో 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు విశాఖ పోర్టు ద్వారా రవాణా చేశామన్నారు. విశాఖపట్నం పోర్టు చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ అత్యధికమని వెల్లడించరారు. అయితే ఈ క్రమంలోనే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేయాలని విశాఖపట్నం పోర్టు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి 82.62 టన్నుల సరుకు రవాణా చేసింది. గతేడాది కంటే ఇది 6 శాతం ఎక్కువ.

# సీఐఐ సదస్సులో కనిపించని మిత్రపక్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖలో పెట్టుబడుల సదస్సు ప్రారంభం అయింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ వేదికగా ఈ సదస్సు రెండు రోజులపాటు కొనసాగుతోంది. ప్రపంచం నలుమూలల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. గత కొంతకాలంగా ఏపీ ప్రభుత్వం ఈ సదస్సుకు సన్నాహాలు ప్రారంభించింది. సీఎంతో పాటు మంత్రులు స్వయంగా వెళ్లి ఆహ్వానాలు అందించారు. దాదాపు పది లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రావడం లేదా? అనే వార్త హల్చల్ చేస్తోంది. పౌర సంబంధాల శాఖ విడుదల చేసిన అతిథుల జాబితాలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు లేకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతుంది. అసలు పవన్ వస్తారా? రారా? అనేది స్పష్టత లేకుండా పోయింది. గత కొద్ది రోజులుగా అటవీ శాఖ భూముల పరిశీలనతో పాటు ఎర్రచందనం నిల్వలను పరిశీలించారు పవన్ కళ్యాణ్. ఏకంగా వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించిన భూముల వీడియోలను తీసి మంత్రివర్గ సహచరులకు చూపించారు. గత రెండు రోజులుగా రాజకీయంగా సైతం హాట్ టాపిక్ అవుతున్నారు.అయితే కూటమి ప్రభుత్వ విధానాలు చూస్తుంటే ఒక అంశం స్పష్టంగా కనిపిస్తుంది. సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని సాఫీగా నడుపుతున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయంగా డ్యామేజ్ జరిగినప్పుడు బయటకు వస్తున్నారు. అటు లోకేష్ తెలుగుదేశం పార్టీ బాధ్యతలను తన శాఖ ప్రగతి, ఏపీకి పెట్టుబడులు, విదేశీ వ్యవహారాలను చూస్తున్నారు. ఈ ముగ్గురు నేతలు ఇలా కీలక బాధ్యతల్లో సర్దుబాటు అయ్యారు. పవన్ కళ్యాణ్ కదలికలు చూస్తే ఆయన గ్రామీణ ప్రాంత అభివృద్ధి, పర్యటనలు చేస్తున్నారు. అయితే విదేశాల నుంచి పరిశ్రమలతో పాటు పెట్టుబడులు తెచ్చే బాధ్యతను లోకేష్ తీసుకున్నారు. అయితే ఈ విషయంలో చక్కటి సమన్వయం కనిపిస్తోంది. విభిన్న ప్రకటనలు, నిర్ణయాలు ప్రకటించక పోవడాన్ని మనం గుర్తించాలి. ముఖ్యంగా ఇది అనుకునే చేస్తున్నదే.విశాఖ పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ప్రభుత్వం పౌర సంబంధాల శాఖ ద్వారా భారీగా ప్రకటనలు ఇచ్చింది. అయితే ఈ యాడ్లలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పియాష్ గోయల్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు ఉన్నాయి. సీఎం చంద్రబాబు ఈ ప్రకటన ఇస్తున్నట్టు అందులో ఉంది. మరి ప్రకటనల్లోనే పవన్ కళ్యాణ్ కు అంత ప్రాధాన్యం ఉంటే.. కచ్చితంగా ఆయన సదస్సుకు హాజరవుతారని అంతా భావించారు. కానీ అతిథుల జాబితాలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, నాదేండ్ల మనోహర్, టీజీ భరత్ తో పాటు సిఐఐ కోఆర్డినేటర్ల పేర్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పవన్ కళ్యాణ్ ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం లేదా అనే చర్చ నడుస్తోంది. వైసీపీ అనుకూల మీడియా అయితే దీనిని హైలెట్ చేస్తోంది. క్రమేపి పవన్ కళ్యాణ్ ని సైడ్ చేస్తున్నట్లు చెప్పుకొస్తోంది.

# వలంటీర్లు కు దీటుగా మరో వ్యవస్థ..




**విజయవాడ, నవంబర్ 15, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ పై ఫుల్ ఫోకస్ పెట్టారు నారా లోకేష్. ప్రస్తుతం ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ ఉన్నారు. కానీ మంత్రి లోకేష్ మాత్రం అనధికారికంగా పార్టీని నడుపుతున్నారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం ఉండి.. పోరాటం చేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారు. పదవుల నియామకం సమయంలో వారు పార్టీకి చేసిన సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటువంటి వారికి మాత్రమే పదవులు కట్టబెట్టారు. అయితే ఇప్పుడు సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టారు నారా లోకేష్. మండల, పంచాయితీ, క్లస్టర్, బూత్ స్థాయిలో టిడిపి కమిటీలను నియమించారు. ఆ కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సైతం.. పదవుల స్వీకరణ మాదిరిగా నిర్వహిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పార్టీలు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నట్టే. ప్రాంతీయ పార్టీలకు అది అవసరం కూడా. ఇప్పటికే బీమా సదుపాయం కల్పించి రికార్డు సృష్టించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఈ బీమా వర్తింపజేసేలా చేశారు.దేశంలో చాలా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ అవి కొద్ది రోజులకే అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. అటువంటి ఇబ్బందులే తెలుగుదేశం పార్టీకి ఎదురయ్యాయి. కానీ వాటన్నింటినీ అధిగమించి ముందుకు సాగింది తెలుగుదేశం పార్టీ. దేశంలో చాలా ప్రాంతీయ పార్టీలు బలహీనం అయ్యాయి. కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎన్టీఆర్ బలమైన పునాదులు వేస్తే.. దానికి మరింత బలం జోడించారు చంద్రబాబు. ఇప్పుడు లోకేష్ తరంలో సైతం పార్టీ నిర్మాణాన్ని మరింత బలంగా చేపట్టాలని ఈ క్లస్టర్ విధానాన్ని తెరపైకి తీసుకొచ్చారు. పార్టీ అంటే అభిమానం ఉండే ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వామ్యం చేశారు. 2024

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి పాలన చేస్తోంది. గత అనుభవాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీకి విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు చంద్రబాబు, లోకేష్. అధికార కార్యక్రమాల కోసం ఏ జిల్లాకు వెళ్తున్న.. తగిన సమయాన్ని పార్టీ కోసం కేటాయిస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే క్లస్టర్ ఇన్చార్జిల ఆలోచన లోకేష్ కు వచ్చింది. పార్టీ విధానాలతో పాటు ప్రభుత్వ అంశాలను ప్రజల్లోకి, పార్టీ శ్రేణుల్లోకి తీసుకెళ్లేందుకు ఈ క్లస్టర్ ఎంతగానో దోహదపడుతోంది. అందుకే నామినేటెడ్ పదవుల మాదిరిగా ఈ క్లస్టర్ ఇన్చార్జిల నియామకాన్ని కూడా చేపడుతున్నారు. ఒక్క విధంగా చెప్పాలంటే వాలంటీర్ల వ్యవస్థకు ధీటుగా ఈ క్లస్టర్ వ్యవస్థ ఎంతో ప్రయోజనకారిగా మిగలనుంది.

# పంజాబ్ కింగ్స్ రిలీజ్ చేసిన ఆటగాళ్ల లిస్ట్ ఇదే.. ముగ్గురు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు గుడ్ బై



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు పంజాబ్ కింగ్స్ ఆస్ట్రేలియా ఆటగాళ్లను టార్గెట్ చేసింది. ఏకంగా ముగ్గురు ఆసీస్ ఆటగాళ్లను ఆ ఫ్రాంచైజీ వదిలేసుకుంది. స్టార్ ప్లేయర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ తో పాటు ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ లను రిలీజ్ చేసింది. మ్యాక్స్ వెల్, హార్డీని వదిలేసినా గత సీజన్ లో అద్భుతంగా రాణించిన ఇంగ్లిస్ ను రిలీజ్ చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ మ్యాక్స్ వెల్ నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. గత సీజన్ లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండా పూర్తిగా నిరాశపరిచాడు.

స్టార్ ఆటగాడిగా ప్రతి మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు కల్పించినా తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున 2024 ఐపీఎల్ సీజన్ లో ఒక్క ఇన్నింగ్స్ కూడా ఆడకపోగా.. 2025 లో అదే చెత్త ఫామ్ కొనసాగించాడు. దీంతో 2025 ఐపీఎల్ సీజన్ లో అతన్ని రిలీజ్ చేయక తప్పలేదు. ఆరోన్ హార్డీ విషయానికి వస్తే.. ఈ ఆసీస్ ఆల్ రౌండర్ కు ఒక్క మ్యాచ్ లో కూడా అవకాశం రాలేదు. దీంతో అతని అవసరం లేదని భావించిన జట్టు రిలీజ్ చేసింది. ఇంగ్లిస్ బాగా ఆడినప్పటికీ ఎందుకు రిలీజ్ చేసిందో తెలియాల్సి ఉంది. ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ ఈ ఆసీస్ వికెట్ కీపర్ ను

రూ. 2.60 కోట్ల ధరకు దక్కించుకుంది. ఇండియన్ ఫాస్ట్ బౌలర్ కుల్దీప్ సేన్ కు పంజాబ్ గుడ్ బై చెప్పింది. స్పిన్నర్ ప్రవీణ్ దూబేను కూడా రిలీజ్ చేసింది. ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ అద్భుతంగా ఆడి రన్నరప్ గా నిలిచింది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ తిరుగులేని ఆట ఆడినా తుది పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఓడింది.

**రిటైన్ చేసిన ఆటగాళ్లు:**

శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహాల్ వధేరా, ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సూర్యంష్ షెడ్జ్, మిచెల్ సింగ్, విజయ్, మిచెల్ సింగ్, విజయ్, విజయ్‌కుమార్, బార్ట్లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్

**రిలీజ్ చేసిన ఆటగాళ్లు:**

గ్లెన్ మాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే

# 11 ఏళ్ళ అనుబంధానికి చెక్.. రూ.18 కోట్ల స్టార్ ఆల్ రౌండర్‌ను రిలీజ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ జట్టులోని జట్టు స్టార్ ఆల్ రౌండర్ కు బిగ్ షాక్ ఇచ్చింది. దశాబ్ద కాలంగా కేకేఆర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన రస్సెల్ కు ఈ సారి ఆ జట్టు ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. ఈ విండీస్ ఆల్ రౌండర్ ను ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు రిలీజ్ చేసి ఊహించని షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రస్సెల్.. గత సీజన్ లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో కేకేఆర్ రస్సెల్ ను వదులుకునేందుకు సిద్ధమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆండ్రీ రస్సెల్ 109 మ్యాచ్‌లు ఆడి 2593 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున బౌలింగ్ లోనూ రాణించి 122 వికెట్లు పడగొట్టాడు. రస్సెల్ జట్టులో ఉన్నప్పుడు కేకేఆర్ రెండు టైటిల్స్ కూడా గెలుచుకుంది. రస్సెల్ 2014 నుండి కేకేఆర్ జట్టు తరపున ఆడుతున్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ ముందు రస్సెల్ ను కేకేఆర్ రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ లో ఈ విండీస్ ఆల్ రౌండర్ 167 పరుగులు మాత్రమే చేసి 8 వికెట్లు పడగొట్టాడు. వయసు ఎక్కువగా ఉండడంతో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడం రస్సెల్ కు మైనస్ గా మారింది.

2025లో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2024 లో శ్రేయాస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతంగా ఆడి టైటిల్ గెలిచింది. 2025 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ప్లే ఆఫ్స్ కు చేరకపోవడంతో 2026 ఐపీఎల్ సీజన్ లో కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనుంది. 2026 ఐపీఎల్ సీజన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ కోచింగ్ సిబ్బందిలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసింది. జట్టుకు కొత్త ప్రధాన కోచ్ గా అభిషేక్ నాయర్ నియమించిన కేకేఆర్.. గురువారం (నవంబర్ 13) షేన్ షేన్ వాట్సన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా ప్రకటించింది. తాజాగా న్యూజిలాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీని కొత్త బౌలింగ్ కోచ్‌గా నియమించుకున్నారు.

## ఒకే రోజు 16 వికెట్లు: సౌతాఫ్రికాను తిప్పేసిన జడేజా.. కోల్‌కతా టెస్టులో విజయం దిశగా టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా వేదికగా ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు వికెట్ల వర్షం కురిసింది. శనివారం (నవంబర్ 15) ఒక్క రోజే ఏకంగా 16 వికెట్లు కూలడంతో మ్యాచ్ మూడో రోజే ఫలితం రానుంది. మొదట సౌతాఫ్రికా రెచ్చిపోయి టీమిండియాను 189 పరుగులకు ఆలౌట్ చేస్తే.. ఆ తర్వాత టీమిండియా బౌలర్లు అంతకుమించి అన్నట్టుగా వికెట్ల వర్షం కురిపించి గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. రెండో రోజు అట ముగిసే సమయానికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో 7 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. క్రీజ్ లో కెప్టెన్ బవుమా (29), కార్బిన్ బాష్ (1) ఉన్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. టీమిండియాను కేవలం 189 పరుగులకే ఆలౌట్ చేసి ఫుల్ జోష్ లో రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు దిగిన సౌతాఫ్రికాకు ఎదరు దెబ్బలు తగిలాయి. టీ విరామానికి ముందే కుల్దీప్ యాదవ్ సఫారీ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (11) ను ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔట్ చేశాడు. టీ విరామం తర్వాత తొలి ఓవర్ లోనే మార్క్రమ్ (4)ను జడేజా పెవిలియన్ కు పంపడంతో 25 పరుగులకే సౌతాఫ్రికా తమ ఓపెనర్లను కోల్పోయింది. ఇదే ఊపును కొనసాగించిన జడేజా వరుస విరామాల్లో వియాన్ ముల్డర్ (11), టోనీ డి జోర్జీ (2), ట్రిస్టన్ స్టబ్స్ (5) లను ఔట్ చేయడంతో సగం జట్టును కోల్పోయిన సౌతాఫ్రికాను కష్టాల్లో పడింది. 60 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన సౌతాఫ్రికాను ఒక ఎండ్ లో బవుమా పోరాడినా మిగిలిన వారు ఎవరూ సహకరించలేదు. అక్షర్ పటేల్ వికెట్ కీపర్ కైల్ వెర్రెయిన్ (9)ను ఔట్ చేస్తే.. మార్కో జాన్సెన్ (13)ను ఆట చివర్లో కుల్దీప్ పెవిలియన్ కు చేర్చాడు. ప్రస్తుతం 29 పరుగులతో బవుమా పోరాడుతున్నాడు. ఇండియా బౌలర్లలో జడేజా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండు.. అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నారు. బవుమా మూడో రోజు చివరి మూడు వికెట్లతో ఎలా పోరాడతాడనే దానిపై మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది.

తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా బ్యాటింగ్ లో ఘోరంగా విఫలమైంది. సఫారీ బౌలర్ల ధాటికి మన బ్యాటర్లు పెవిలియన్ కు క్యూ కట్టారు. శనివారం (నవంబర్ 15) రెండో రోజు ఆటలో బ్యాటింగ్ లో చేతులెత్తేయడంతో తొలి ఇన్నింగ్స్ లో 189 పరుగులకే ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ లో టీమిండియాకు కేవలం 30 పరుగుల ఆధిక్యం మాత్రమే లభించింది. 39 పరుగులు చేసిన రాహుల్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. సుందర్ (29), పంత్ (27), జడేజా (27) వచ్చిన మంచి ఆరంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో హార్మర్ నాలుగు.. జాన్సెన్ మూడు వికెట్లు పడగొట్టారు. హార్మర్,కార్బిన్ బాష్ లకు చెరో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ లో సౌతాఫ్రికా 159 పరుగులకు ఆలౌటైంది.

# తెలుగు దర్శకుడి సలహా జాన్వీ వింటుందా?





అవును.. జాన్వీకపూర్ ని అతడు నియంత్రిస్తున్నాడు. ఫలానా పరిశ్రమలో మాత్రమే నటించాలని, తిరిగి హిందీ చిత్రసీమకు వెళ్లొద్దని సలహాలిస్తున్నాడు. సక్సెస్ కావాలంటే తెలుగు పరిశ్రమనే నమ్ముకోవాలని కూడా సూచించాడు. అయితే జాన్వీకపూర్ సదరు తెలుగు దర్శకుడి మాటలు వింటుందా? అతడు ఇచ్చిన సలహా ఏమిటి? అది నిజంగా అంత విలువైనదా? వివరాల్లోకి వెళితే..అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఇటీవల పూర్తిగా తెలుగు సినిమాలపైనే ఫోకస్ చేస్తున్నట్టు అనిపిస్తోంది. దీనికి కారణం బాలీవుడ్ లో ఈ అమ్మడికి అస్సలు ఏదీ కలిసి రాకపోవడమే. ఎన్నో ఆశలు పెట్టుకున్న పరమ్ సుందరి, సన్నీ సంస్కారికి తులసీ కుమారి లాంటి చిత్రాలు ఫ్లాపులయ్యాయి. అంతకుముందు కూడా కొన్ని వరుస యావరేజ్ సినిమాలతోనే సరిపెట్టుకుంది. హిందీ చిత్రసీమలో జాన్వీ కెరీర్ ఆశించినంతగా వెలగలేదనడానికి ఇవన్నీ సంకేతాలు. జాన్వీకి ఒకదాని వెంట ఒకటిగా అవకాశాలు వచ్చినా కానీ, ఇవేవీ బ్లాక్ బస్టర్లు కావడం లేదు. అందువల్ల రష్మిక మందన్న, కియరా రేంజులో దూసుకుపోవడం ఈ అమ్మడికి కుదరడం లేదు.అయితే తెలుగు దర్శకుడు, ఓదెలా 2 ఫేం అశోక్ తేజ ఇప్పుడు జాన్వీ కపూర్ కెరీర్ జర్నీపై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిగ్గా మారాయి. అతడి ప్రకారం .. జాన్వీ ఇప్పుడు సరైన చోటులోనే ఉంది. జాన్వీకి హిందీలో కంటే తెలుగులోనే క్రేజ్ ఎక్కువ. అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు గనుక ప్రజలు నెత్తిన పెట్టుకుంటారు. అందువల్ల జాన్వీ ఎదగాలని ఇక్కడ అందరూ పాజిటివ్ గా కోరుకుంటారు. అందువల్ల జాన్వీ టాలీవుడ్ అవకాశాలను వదులుకోకూడదని, ఇక్కడే కొనసాగాలని కూడా అశోక్ కోరుకున్నారు.అయితే అతడి వ్యాఖ్యలను కొందరు తప్పు పడుతున్నారు. జాన్వీ కపూర్ ని ఒకే పరిశ్రమకు కట్టుబడి ఉండాలని నియంత్రిస్తున్నారా? అని ప్రశ్నించారు. హద్దు దాటాడని కొందరు విమర్శించారు. అతడు ఆమె కెరీర్ గురించి మాట్లాడకూడదని కూడా అన్నారు.అయితే అశోక్ సలహాను జాన్వీ కపూర్ లైట్ తీసుకోకూడదు. అభిమానులూ అర్థం చేసుకోవాలి. అతిలోక సుందరి శ్రీదేవిని తెలుగు ప్రజలు తమ సొంత మనిషిగా, తమ ఇంటి ఆడపడుచుగా అభిమానించి ప్రేమిస్తారు. శ్రీదేవి కోసం చెవి కోసుకునే ఫ్యాన్స్ ఉన్నారు ఇక్కడ. మామ్ ఇప్పుడు లేకపోయినా .. తన కోసం ప్రారంభమైన అభిమాన సంఘాలు దశాబ్దాలుగా యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నాయి. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ ఫ్యాన్ బేస్ జాన్వీకి అదనపు బలంగా మారుతుంది. ఒకవేళ జాన్వీకపూర్ హిందీ పరిశ్రమ మత్తులో అక్కడికి వెళ్లినా తనకు నటవారసురాళ్ల నుంచి బలమైన పోటీ ఉంది. అక్కడ గుంపులో గోవిందంలా తనను పట్టించుకునేవాళ్లు ఉండరు. ఇక్కడ అలా కాదు.. ప్రజలు జాన్వీలో శ్రీదేవిని చూసుకోవడానికి పోటీపడతారు. ఇవన్నీ జాన్వీ అర్థం చేసుకుంటుందనే భావిద్దాం.ఎన్టీఆర్ సరసన %-%దేవర-1%-%లో నటించిన జాన్వీ తదుపరి రామ్ చరణ్ పెద్దిలోను కీలక పాత్రతో మెప్పించనుంది. ఎన్టీఆర్, చరణ్ తర్వాత బన్ని, ప్రభాస్, సాయి ధరమ్ తేజ్ లాంటి హీరోలతో జాన్వీ అవకాశాలు అందుకోవడం కష్టమేమీ కాదని కూడా విశ్లేషిస్తున్నారు. చరణ్ సరసన పెద్ది చిత్రం నుంచి విడుదలైన తొలి సింగిల్ గ్లింప్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. దేవర తర్వాత పెద్ది కూడా పెద్ద విజయం సాధించి జాన్వీకి బిగ్ బూస్ట్ నిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.



ఐశ్వర్య రాజేష్ ఫ్యాషన్ స్టైల్ మనల్ని అసూయపడేలా చేస్తోంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com